క్లుప్తంగా

బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ



కప్‌తో స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు

చేగుంట(తూప్రాన్): హైదరాబాద్‌లో శుక్ర వారం నిర్వహించిన బాస్కెట్‌బాల్ పోటీల్లో చేగుంట గిరిజన స్పోర్ట్స్ గురుకుల విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు. అంతర్‌జిల్లా అండర్-14 బాస్కెట్ బాల్ పోటీల్లో స్పోర్ట్ స్కూల్ విద్యార్థులు శ్రీల క్ష్మి, లిఖిత, ఇందిర, గంగోత్రి, సోని, గంగా, అర్చలు పాల్గొని రెండో స్థానంలో నిలిచారు. పోటీల్లో గురుకుల విద్యార్థుల గెలుపు పట్ల ఆర్సీఓ గంగారాం, గురుకుల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి యోగా పోటీలు



యోగా పోటీల్లో బాలికలు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో 6వ జిల్లాస్థాయి యోగా పోటీలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నిర్వహిం చారు. ఈసందర్భంగా పలు మండలాలకు చెందిన క్రీడాకారులు యోగా పోటీల్లో పాల్గొ న్నారు. పోటీలను యోగాసన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ రవికుమార్ ఆధ్వర్యం లో నిర్వహించగా, ఆయా మండలాలకు చెం దిన పీడీలు, పీఈటీలు రెఫరీలుగా వ్యవహ రించారు.

కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ వెంకటేశం

పెద్దశంకరంపేట(మెదక్): కాంప్లెక్స్ సమావేశా లను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకో వాలని ఎంఈఓ వెంకటేశం సూచించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠ శాలల ఉపాధ్యాయులకు గణితం, సోషల్ తది తర అంశాలపై ఆర్పీలు అవగాహన కల్పిం చారు. విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యే లా బోధనలు చేపట్టాలని, విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలన్నారు. కార్యక్రమం లో కాంప్లెక్స్ హెచ్ఎంలు, సిబ్బంది సంపత్ రెడ్డి, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగులో జాగ్రత్తలు పాటించాలి



బద్దారంలో పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు పంటల సాగులో జాగ్రత్తలు పాటించాలని ఇన్‌చార్జి ఏఓ కృష్ణ స్పష్టం చేశారు. మండల పరిధిలోని బద్దా రంలో రైతులు సాగు చేస్తున్న పత్తిపంట, వరి, పెసర పంటలను ఆయన శనివారం పరిశీలిం చారు. ప్రస్తుతం వర్షాలు సక్రమంగా లేనందు వల్ల పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, తక్కువ మోతాదులో పురుగు మందులు, ఎరువులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు వినీత్, అఖిల్ తదితరులున్నారు.

రూ.లక్ష సాయం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటకు చెందిన రాజు కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ లక్ష రూపా యల ఆర్థిక సాయం అందించారు. ఇటీవల మృతి చెందిన బాసం రాజు కుటుంబ సభ్యు లను శనివారం ఆయన పరామర్శించారు. రవి, నాగరాజు, కృష్ణ, వేణు, శ్రీను, సిద్దిరా ములు తదితరులు ఉన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

చిన్నశంకరంపేట(మెదక్): యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కళాసారథి బృందం సభ్యులు కుర్మపల్లిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రగ్స్, గంజాయితో కలిగే నష్టాలు, రోడ్డుభద్రతపై పాటల రూపంలో వివరించారు. కార్యక్రమంలో కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో సర్కారు కార్యాలయాలు

- తహసీల్దార్, పశు సంవర్థక శాఖ భవనాల దుస్థితి
- గోడలు నెర్రెలు బారి.. స్లాబ్ చువ్వలు తేలి..
- ఏ క్షణాన కూలుతాయో తెలియని పరిస్థితి
- భయపడుతున్న రైతులు, ప్రజలు



తహసీల్ కార్యాలయంలో ఫైళ్లు ఉంచిన గదిలో నీటి ధారలకు అడ్డంగా ఉంచిన గిన్నెలు

రామాయంపేట(మెదక్): స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని తహసీల్దార్, పశుసంవర్థకశాఖ కార్యాల యాలు పూర్తిగా శిథిలమై ఏక్షణాన కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. రెండు కార్యాలయా లకు సంబంధించి స్లాబ్‌లు, గోడలు పూర్తిగా నెర్రెలు బారాయి. ప్రత్యామ్నాయం లేకపోవడంతో కార్యాలయాలను శిథిలమైన భవనాల్లోనే కొనసాగి స్తున్నారు. వివిధ పనుల నిమిత్తం ఆ కార్యాలయా లకు రావాలంటేనే రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పశు సంవర్థకశాఖ కార్యాలయం సుమారుగా 60 ఏళ్ల క్రితం, తహసీల్ కార్యాలయ భవనం 45 ఏళ్ల క్రితం నిర్మించగా, ప్రస్తుతం ఆ భవ నాలు రెండూ శిథిలావస్థలో ఉన్నాయి. రెండు కార్యాలయాలకు సంబంధించి స్లాబ్‌ల కిందిభాగం దెబ్బతిని సిమెంటు పెచ్చులూడి పడుతుండటంతో పాటు చువ్వలు తేలాయి. గోడలు పెద్ద స్థాయిలో బీటలు బారాయి. ఇప్పటికే వర్షాలకు కార్యాల యాల్లో ఫైళ్లు తడిసిపోయాయి. వర్షం పడి స్లాబ్ నుంచి ధారగా నీరు కారుతుండటంతో నేలపై నీటి ధారలకు అడ్డంగా గిన్నెలుంచుతున్నారు. గతంలో పలువురు ఎమ్మెల్యేలు ఈ భవనాలను పరిశీలించి హామీలిచ్చారు కానీ నెరవేరలేదు.

పిల్లర్ల స్థాయిలో తహసీల్ నిర్మాణం

కొత్తగా తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి నాలుగైదేళ్ల క్రితమే రూ. 3.40 కోట్లు మంజూరు కాగా , కంట్రాక్టర్ కేవలం స్లాబ్ వేసి వదిలేశారు.



పశు సంవర్థక శాఖ కార్యాలయం స్లాబ్ కింది భాగం పెచ్చులూడి తేలిన ఇనుప చువ్వలు

అప్పటి నుంచి నిర్మాణం పూర్తి చేసే విషయం ఎవరూ పట్టించుకోలేదు.

విగ్రహ చోరీ నిందితుల అరెస్ట్

మెదక్ మున్సిపాలిటీ: వినాయక విగ్రహాన్ని దొం గిలించింది పాత నేరస్తులేనని, చోరీకి పాల్పడిన నలుగురిని రిమాండ్‌కు తరలించి, ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. శనివారం మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ మహేశ్‌తో కలిసి వివ రాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని చంద్ర భవన్ కాంప్లెక్స్ వద్ద గత నెల 26న రాత్రి విగ్రహాల తయారీ కేంద్రం నుంచి వినాయక విగ్రహం చోరీకి గురైంది. బాధితుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారం గా నిందితులను గుర్తించారు. వీరిలో కరీంనగర్ జిల్లా మీర్‌పేటకు చెందిన కృష్ణ కుమార్, నాగరాజు, తరుణ్, మహేశ్ ఉన్నట్లు గుర్తించారు. వారి వద్ద



వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్

ఉన్న వినాయక విగ్రహం స్వాధీనం చేసుకోవడంతో పాటు వినియోగించిన ట్రాలీ ఆటో సీజ్ చేసి నలుగురి అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుల గత చరిత్ర అంతా నేరమయంగా ఉన్నట్లు చెప్పారు. కృ ష్ణ కుమార్‌పై మూడు కేసులు ఉన్నాయని, మహేశ్, తరుణ్, నాగరాజుపై గంజాయి కేసులు ఉన్నట్లు తెలిపారు.

మంత్రి ఇలాకాలో అధ్వానపు రోడ్లు



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

అల్లాదుర్గం(మెదక్): వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మం డల బీజేపీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం రోడ్ల దుస్థితిపై తహసీల్దార్ మల్లయ్యకు బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లాదుర్గం గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలుపడి అధ్వాన్నంగా మారినా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. బహి రన్‌దిబ్బ నుంచి వట్‌పల్లి , రాయికోడ్ వెళ్లే రోడ్డుపై వాహనాలు నడపలేని దుస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలో రోడ్లు దారుణంగా ఉంటే పట్టిం చుకోకుండా , కేంద్ర ప్రభుత్వం వేసిన హైవే రోడ్లపై పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాములు , కృష్ణ, మహేశ్, శివ, గణపతి, సదానందం పాల్గొన్నారు.

తగ్గిన పత్తి సాగు.. వరకే మొగ్గు

కొల్చారం(నర్సాపూర్): మండలవ్యాప్తంగా వర్షా భావ పరిస్థితులు పంటలు సాగు చేస్తున్న రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికీ సాధా రణ వర్షపాతం లోటుగానే ఉంది. అయినా బోర్లపై ఆధారపడే రైతులు నీటి ఆధారిత పంట అయిన వరినే సాగు చేశారు. ఇతర వర్షాధార పంటలకు అనుకూలమైన అవకాశాలు ఉన్నా, అటువైపు మొగ్గు చూపలేదు. పైగా ఈ వర్షాకాలం పత్తి సాగు చేసే రైతులు, పంటకు అనుకూలమైన భూములు ఉన్నప్పటికీ.. లక్షలు వెచ్చించి బోర్లు తవ్వించి వరి పంట సాగు చేశారు. వరి సాధారణ సాగు విస్తీర్ణం 20,200 ఎకరాలు కాగా, ప్రస్తుతం 22 వేల ఎకరా లకు పెరిగింది. పత్తి సాధారణ సాగు విస్తరణ 1,350 ఎకరాలకు గాను 1,000 ఎకరాల లోపే పరి మితమైంది. అక్కడక్కడ పత్తి పంటలో కందిని అం తర పంటగా సాగు చేశారు. వరి పంట సాగులో



పైతర శివారులో పత్తి సాగు

ఒడిదుడుకులు ఎదురవుతున్నప్పటికీ రైతులు నీటి ఆధారిత పంట అయిన వరికే మొగ్గు చూపడం, దిగుబడిపై ప్రభావం ఎంత అన్నది వేచి చూడా ల్సిన పరిస్థితి నెలకొంది. వరి సాగు నానాటికీ పెరు గుతున్నా, పంట చేతికొచ్చే దశలో ఏ మేర లాభాలు తెచ్చి పెడుతుంది అన్నది ప్రస్తుత వాతావరణ పరిస్థితులపైనే ఆధారపడి ఉంది.

అంత్యక్రియలకు సాయం

పాపన్నపేట(మెదక్): నిరుపేద అంత్యక్రియ లకు ఓ వ్యక్తి ఆర్థిక సాయం చేసి మానవతను చాటుకున్నాడు. వివరాలు ఇలా... నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన అక్కమ్మగారి దుర్గయ్య అనారోగ్యంతో మరణించాడు. నిరు పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు చేయడమే భారంగా మారింది. దీంతో గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచాడు. గ్రామా నికి చెందిన సామేల్, భూపాల్, దావీద్, ప్రసాద్, సింధు లక్ష్మీపతి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

దొంగతనానికి విఫలయత్నం

నర్సాపూర్ రూరల్: ఇంటి ముందు పార్కు చేసిన కారులో నుంచి మ్యూజిక్ సిస్టం, ఏసీ పాయింట్, ఇతర వస్తువులను అపహరించేం దుకు దొంగలు ప్రయత్నించినట్లు నర్సాపూర్ ఎస్సై లింగం తెలిపారు. నర్సాపూర్ పట్టణా నికి చెందిన మహేష్ తన ఇంటి ముందు శుక్ర వారం రాత్రి రోజులాగే కారును పార్కు చేశాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారులో నుంచి మ్యూజిక్ సిస్టం, ఏసీ పాయింట్ ఇతర వస్తువులు అప హరించేందుకు ప్రయత్నిస్తుండగా అలజడి కావడంతో మహేష్, అతని కుటుంబ సభ్యులు లేచి చూడగా దొంగలు పారిపోయి నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

పరిశ్రమ సహకారంతో సీసీ రోడ్డు

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట పోలీస్‌స్టే షన్ పరిసరాల్లో పరిశ్రమ సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం చేపట్టారు. పోలీస్‌స్టేషన్ ఆవరణ చిత్తడిగా ఉండడంతో ఎస్ఐ మధుకర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు మండల పరిధి నవాబుపేట పరిధిలోని ఫ్లెమింగ్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం స్పందించి రోడ్డు పనులు చేపట్టింది. పరిశ్రమ ఎండీ ప్రకాశ్, డైరెక్టర్ రాంమోహన్, హెచ్‌ఆర్ మనో హర్‌కు పోలీసు సిబ్బంది, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

దళితులపై కేసులు ఎత్తివేయాలి

చేగుంట(తూప్రాన్): మండలంలోని బీ.కొం డాపూర్‌లో దళితులపై కేసులను ఎత్తివే యాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. జూన్ 18న ఓ కేసు విషయం లో బీ.కొండాపూర్‌కు చెందిన పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. వారిపై నమోదు చేసిన కేసును వెంటనే కొట్టి వేయాలని, లేదంటే డీబీఎఫ్ తరఫున పోరా టం చేస్తామన్నారు. సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వేణుతో పాటు పలువురు డీబీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం

పెద్దశంకరంపేట(మెదక్): రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మండల బీజేపీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు. స్థానిక రైతువేదికలో ప్రధాని మోదీ చేతుల మీదుగా శనివారం రూ.20.5 వేల కోట్లు కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి వీక్షిం చారు. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాలలో పెట్టుబడి సహాయాన్ని అందించారన్నారు. రైతులు కేం ద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఏఈఓ వినీత్ రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

కొల్చారం(నర్సాపూర్): కొల్చారం నూతన ఎస్ఐగా అహమ్మద్ మోహినొద్దిన్ శనివారం పదవి బాధ్యత చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన మహమ్మద్‌గౌస్ పదవీ విరమణ చేయడంతో ఆ స్థానంలో నార్సింగి ఎస్ఐగా పనిచేసిన మొహినొద్దీన్ బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృ షిచేస్తానన్నారు.

బేసిక్ లెర్నింగ్ కార్యక్రమం జయప్రదం చేయండి

పాపన్నపేట(మెదక్): బేసిక్ లెర్నింగ్ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎంఇఓ ప్రతాప్ రెడ్డి సూచిం చారు. శనివారం మండల పరిధిలోని గాజుల గూడెం పాఠశాలలో బేసిక్ లెర్నింగ్ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఒకటో తరగతి నుండి 5 వ తరగతి విద్యార్థులకు బేసిక్ లెర్నింగ్ సిస్టం ప్రవేశ పెట్టినట్లు చెప్పారు.ఇం దులో తెలుగు, గణితం, ఇంగ్లిష్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు వారంవారం టాస్కులు ఇచ్చి, వాటిని పూర్తి చేయిస్తు న్నట్లు హెచ్ఎం సాయిసిరి తెలిపారు. విద్యా ర్థులు ధారాళంగా చదివేలా సంసిద్ధులను చేస్తున్నట్లు చెప్పారు. చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చర్యలు



బేసిక్ లెర్నింగ్ కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎంఈవో

తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అభ్యసన కార్యక్రమాలు అభివృద్ధి పర్చేలా ప్రణాళిక తయా రు చేశామన్నారు. కార్యక్రమంలో టీచర్లు రవీందర్ రెడ్డి, సాయిలు, చారి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యురాలు గంగమణి

తూప్రాన్: మెదక్ జిల్లా పోలీసు కళాబృందం, షీ టీంతో పట్టణంలోని గీతా స్కూల్‌లో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాకారుడు సురేందర్ తన మాట, పాటలతో విద్యార్థులను చైతన్య పరిచారు.

కళాబృందం అవగాహన కార్యక్రమం

విద్యార్థుల్లో యుక్త వయసులో వచ్చే వివిధ మార్పు లను తెలియజేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. షీ టీం సభ్యురాలు గంగమణి మాట్లాడుతూ విద్యార్థి నులు తాత్కాలిక ఆకర్షణలకు లోనుకాకుండా ఉం డాలన్నారు. అమ్మాయిలకు ఏదైనా సమస్య ఉంటే షీ టీంకు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామ న్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్ఐ రామచం ద్ర నాయక్, ఎస్ఐ-2 జ్యోతి, గీతా స్కూల్ కర స్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



ధర్నా కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు

శివ్వంపేట(నర్సాపూర్): ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 5వ తేదీన మెదక్‌లో నిర్వహించే ధర్నాను విజయ వంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు అన్నారు. శని వారం శివ్వంపేట, దొంతి, గోమారం కాంప్లెక్స్ పరిధిలో ధర్నాకు సంబంధించి కరపత్రాలను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీపీ ఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలని, తదితర డిమాండ్‌లతో ధర్నా నిర్వహిస్తు న్నట్లు చెప్పారు.

పెట్రోల్‌బంక్ ప్రారంభమయ్యేనా..!

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని శీలాం పల్లి గేటు వద్ద 2021 ఫిబ్రవరిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశారు. అది కన్జ్యూమర్ పెట్రోల్ బంకు కావడంతో, రిటైల్ బంకు కంటే లాభాలు ఎక్కువగా ఉండటంతో, రైతులకు లీటర్ డీజిల్‌పై రూపాయి తగ్గింపు ఇచ్చారు. సంవత్సరం వరకు బాగానే నడిచింది. ప్రభుత్వ పథకాల కారణంగా కన్జ్యూమర్ పెట్రోల్ బంకులకు, రిటైల్ బంకుల కంటే అధిక ధరలకు చమురు అమ్మడంతో బంకును మూసేశారు. బంకు మూతబడి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా దానిని పట్టించుకునే వారు లేరు. ఈ విషయమై సొసైటీ



మూతబడిన పీఏసీఎస్ పెట్రోల్ బంకు

పాలకవర్గ సభ్యులు కన్జ్యూమర్ బంక్‌ను, రిటైల్ బంకుగా మార్చుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. త్వరలోనే బంకును ప్రారం భిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

సొంత నిధులతో మురికి కాలువ నిర్మాణం

నర్సాపూర్: కాలనీవాసుల ఇబ్బందులను తీర్చా లన్న ఉద్దేశంతో తన సొంత నిధులతో మురికి కాలువ నిర్మించినట్లు స్థానిక మున్సిపాలిటీ రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ లతయాదవ్ తెలిపారు. రెం డవ వార్డులోని సునీతారెడ్డికాలనీలో మురికి కాలువ లేక నీరు రోడ్డుపై పారుతుడంటంతో స్థాని కులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో సుమారు 80మీటర్ల పొడవు అండర్‌గ్రౌండ్ మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టామని రెండు రోజుల్లో పనులు పూర్త వుతాయని తెలిపారు. గతంలో మున్సిపాలిటీ అధి కారుల దృష్టికి తీసుకుపోయినా నిధులు మంజూరు



మురికి కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న లతయాదవ్

చేయలేదని దీంతో సొంత నిధులతో మురికి కాలువ నిర్మాణం చేపట్టినట్లు ఆమె వివరించారు.

విద్యుత్ టవర్ ఎక్కి యువకుడి హల్‌చల్



విద్యుత్ టవర్ ఎక్కిన ఇట్టబోయిన నరేందర్

కౌడిపల్లి(నర్సాపూర్): మద్యం మత్తులో విద్యుత్ టవర్ ఎక్కి యువకుడు హల్‌చల్ చేశాడు. మండల కేంద్రమైన కౌడిపల్లి పోలీస్‌స్టేషన్ ముందు శని వారం జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. కౌడిపల్లికి చెందిన ఇట్టబోయిన నరేందర్(అలి యాస్ నరి) ఏపని చేయకుండా మద్యానికి బానిసై తిరుగుతూ భార్యా, తల్లిదండ్రులతో ఘర్షణ పడే వాడు. శనివారం ఉదయం సైతం ఇంట్లో గొడవపడి వచ్చి విద్యుత్‌టవర్ ఎక్కాడు. గమనిం చిన స్థానికులు విద్యుత్‌శాఖ అధికారులకు ఫోన్ చేయడంతో విద్యుత్ సరఫరాను బంద్ చేశారు. అనంతరం గ్రామస్తులు అతన్ని కిందికి దించి ఇం టికి పంపించారు. నరేందర్ ఇంతకు ముందుసైతం విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడని గ్రామస్తులు గుర్తు చేశారు.

చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి బరువు పరిశీలిస్తున్న హేమభార్గవి

నర్సాపూర్ సీడీపీఓ హేమభార్గవి

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిన్నారుల ఆరోగ్యంపై తల్లి దండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అంగన్ వాడీ టీచర్లు చిన్నారులు ఉన్న ఇంటిని సందర్శించి, పిల్లల ఆరోగ్యంపై సరైన అవగాహన కల్పించాలని నర్సాపూర్ సీడీపీఓ హేమభార్గవి సూచించారు. మండల పరిధిలోని చండూర్, గౌతాపూర్ అంగన్ వాడీ కేంద్రాలను ఆమె శనివారం తనిఖీ చేసి, చిన్నారుల ఎత్తు, బరువు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారుల్లో తీవ్ర పోషణలోపం రావడానికి కారణాలను తల్లిదండ్రు లకు వివరించామన్నారు. తల్లి గర్భం దాల్చిన ప్పుడు, ప్రసవ సమయంలో వచ్చిన సమస్యలపై ఆరా తీశామన్నారు. పిల్లల ఆర్యోగంపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ముర్రుపాల ప్రాము ఖ్యత, పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత, అంగన్‌వాడీ టీచర్లు శశికళ పాల్గొన్నారు.

ఆటో బోల్తా: పలువురికి గాయాలు

వెల్దుర్తి(తూప్రాన్): ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన ఘటనలో పలువురు గాయపడ్డారు. వివ రాల్లోకి వెళ్తే.. వెల్దుర్తి నుంచి తూప్రాన్ వెళ్లేదారిలో వెల్దుర్తి శివారులోని ఓ పౌల్ట్రీ ఫాం వద్ద ప్రమాదవ శాత్తు నాగులపల్లికి చెందిన ఆటో శనివారం రాత్రి బోల్తా పడింది. ప్రమాదంలో వెల్దుర్తిలో వారంతపు సంత ముగించుకొని ఇంటికి వెళ్తున్న మండలం లోని మెల్లూర్ గ్రామానికి చెందిన పిట్ల నర్సమ్మ, వసంత, రాణి, ఆమె 11 ఏళ్ల కూతురు శ్రీవాణితో పాటు ఆటోడ్రైవర్ యాదగిరి, అతడి స్నేహితుడు మహేశ్, కొప్పులపల్లిలో బంధువు ఇంటికి వెళ్తున్న మెదక్ మండలం రాజ్‌పల్లికి చెందిన సున్నం దుర్గయ్య దంపతులు గాయపడ్డారు. విషయం



సంఘటనా స్థలంలో క్షతగాత్రులు

తెలుసుకున్న పోలీసులు క్షతగాత్రులను 108లో తూప్రాన్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

మెదక్ కలెక్టరేట్: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని, 44 రకాల కార్మిక చట్టాలు అమలు చేయాలని సీఐ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశ్రీ కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మెదక్ కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ ముఖ్య నాయకత్వ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన పోరా టాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మ శ్రీ

బాలమణి, మల్లేశం, ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కడారి నాగరాజు, సంతోష్ సహాయ కార్యదర్శులు గౌరయ్య, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264